GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : గురువారం- జూన్ 25-2026 పేజీలు : 3

## తెరుచుకున్న హర్మ్యాజ్ జలసంధి..

### -మెల్లగా కొనసాగుతున్న నౌకల రవాణా



**టిమీడియా, జూన్24, , ఢిల్లీ బ్యూరో :** అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన 'హర్మ్యాజ్ జలసంధి' సుదీర్ఘకాలంగా మూతపడటంతో ప్రపంచ సముద్ర రవాణా రంగం మునుపెన్నడూ లేని విధంగా స్తంభించిపోయింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో సుమారు 125 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 10.4 లక్షల కోట్లు) విలువైన సరుకుతో ఉన్న 1,200 కంటే ఎక్కువ కార్గో నౌకలు నిలిచిపోయినట్లు షిప్పింగ్ డేటా మరియు బీమా సంస్థల నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాంతంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలే అంతర్జాతీయ జలమార్గం గుండా రవాణా నిలిచిపోవడానికి ప్రధాన కారణం.ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురు,




### జమ్ముకశ్మీర్ ఎప్పటికీ
## మా అంతర్గత వ్యవహారమే
### పాక్‌కు భారత్ గట్టి కౌంటర్

**టిమీడియా, జూన్24, ఢిల్లీ బ్యూరో : ఐక్యరాజ్యసమితి భద్రతామండలి (యూఎన్ఎస్సీ)లో జమ్ముకశ్మీర్ అంశంపై పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలకు భారత్ గట్టి సమాధానం ఇచ్చింది. జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం పూర్తిగా భారతదేశ అంతర్గత వ్యవహారమని, ఈ విషయంలో ఎలాంటి సందేహానికీ తావులేదని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని స్పష్టం చేశారు. యూఎన్ఎస్సీ అరియా-ఫార్ములా సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.**

జమ్ముకశ్మీర్ అంశంపై భారత్ ఎప్పటినుంచో ఒకే విధమైన వైఖరిని పాటిస్తోందని హరీశ్ పర్వతనేని అన్నారు. జమ్ముకశ్మీర్? ఎప్పటికీ భారత్? అంతర్గత అంశమేనని పునరుద్ఘాటించారు. గతంలో ఎలా ఉందో, ప్రస్తుతం కూడా అలాగే ఉందని, భవిష్యత్తులోనూ అదే కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమావేశానికి సహ-అధ్యక్షత వహిస్తున్న దేశం తటస్థంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఈ వేదికను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నించడం ఆశ్చర్యకరమని హరీశ్ పర్వతనేని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన విమర్శించారు. భారత్ గతంలోనూ ఇదే విధంగా జమ్ముకశ్మీర్ తన అంతర్గత అంశమని, దానిపై మూడో దేశం జోక్యం అవసరం లేదని స్పష్టంగా చెబుతూ వస్తోంది.

#### ఐరాస చార్టర్‌పై భారత్ వివరణ

సమావేశంలో ప్రధాన చర్చగా ఉన్న అంశంపై కూడా భారత ప్రతినిధి వివరణ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని చాప్టర్-6, చాప్టర్-7 మధ్య స్పష్టమైన తేడా ఉందని ఆయన వివరించారు. చాప్టర్-7 కింద శాంతికి ముప్పు, యుద్ధ పరిస్థితులు లేదా దాడులు జరిగినప్పుడు భద్రతా మండలి ప్రత్యక్ష చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ చర్యలు అమలు కాకపోతే పరిస్థితులు మరింత తీవ్రతరం కావచ్చని హెచ్చరించారు. అదే సమయంలో చాప్టర్-6 కింద శాంతియుత పరిష్కారానికి సంబంధించిన మార్గాలు ఉంటాయని తెలిపారు. చర్చలు, విచారణలు, మధ్యవర్తిత్వం, సయోధ్య, మధ్యస్థ తీర్పు వంటి మార్గాలను ఇందులో ఉపయోగించవచ్చని చెప్పారు.

#### మధ్యవర్తిత్వ వ్యవస్థలపై పునఃసమీక్ష అవసరం

చాప్టర్-6 కింద అమలు చేసే మధ్యవర్తిత్వ విధానాలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని భారత్? ప్రతినిధి పర్వతనేని హరీశ్ అభిప్రాయపడ్డారు. ఒకసారి రూపొందించిన విధానాలు శాశ్వతంగా కొనసాగుతాయని భావించడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న సమస్యలు, ఉదాహరణకు పాలస్తీనా అంశం, కాలానుగుణంగా మారిన మధ్యవర్తిత్వ వ్యవస్థలకు ఉదాహరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. పాలస్తీనా సమస్యను ఉదాహరణగా ప్రస్తావించారు. పాలస్తీనా అంశంలో కాలానుగుణంగా మధ్యవర్తిత్వ విధానాలు మారుతూ వచ్చాయని, పరిస్థితులకు అనుగుణంగా కొత్త చర్చా ప్రక్రియలు అమల్లోకి వచ్చాయని పేర్కొన్నారు. అందువల్ల ఐరాస వ్యవస్థలో ఉన్న పాత విధానాలను సమీక్షించడం అవసరమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ తీర్మానాల అమలును మెరుగుపరచడానికి చేపడుతున్న యూఎన్80 కార్యక్రమం తరహాలోనే భద్రతా మండలి తీర్మానాలపై కూడా సమీక్ష అవసరమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో భద్రతా మండలి నిర్మాణం, విధానాల్లోనూ మార్పులు అవసరమని తెలిపారు.భద్రతా మండలిని విస్తరించి శాశ్వత సభ్యత్వాన్ని భారత్‌కు ఇవ్వాలని దిల్లీ ఎప్పటి నుంచో కోరుతోంది. ప్రస్తుత 15 సభ్యుల వ్యవస్థ ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా లేదని భారత్ వాదిస్తోంది. భారత్ అభ్యర్థనకు జర్మనీ, జపాన్, బ్రెజిల్ వంటి జీ4 దేశాలతో పాటు మరికొన్ని యూరోపియన్ దేశాల మద్దతు కూడా పెరుగుతోంది. ప్రస్తుతం యూఎన్?ఎస్?సీలోచైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికా శాశ్వత సభ్యులుగా ఉండగా, భారత్ సహా 10 దేశాలు తాత్కాలిక సభ్యులుగా మారుతూ ఉంటాయి.

# ఓటర్ జాబితాపై ఫోకస్

### - సర్వం సిద్ధం చేసిన అధికారులు

## తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

**టిమీడియా, జూన్24, హైదరాబాద్ బ్యూరో :** ఓటర్ల జాబితా సవరించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) పరిధిలో అధికారులు సిద్ధమయ్యారు. సర్ ప్రక్రియలో శుక్రవారం నుంచి జులై 24 వరకు ఇంటింటి గణనకు వచ్చే బీఎల్?వోలు ఒక కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉంటే అన్ని ఎన్యుమరేషన్ ఫారాలు విడివిడిగా ఇస్తారు. వీటిని ఓటరు విధిగా తన పాస్?పోర్ట్ సైజ్ ఫొటోను జత చేసి పుట్టిన తేదీ, ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్, తల్లిదండ్రుల వివరాలు, వారి ఓటు హక్కు వివరాలను నింపి అందజేయాల్సి ఉంటుంది. లేదా నేరుగా ఎన్నికల సంఘం యాప్?లో అప్లోడ్ చేయవచ్చు. ఒకవేళ ఇంటి వద్ద లేని పక్షంలో ఎఉ-జు=సా.జుజ×.+ఉ఺.×చీ ఫారం డౌన్ లోడ్ చేసుకోవాలని, జూలై 24 లోగా అప్లోడ్ చేసి ఎక్నాలెడ్జిమెంట్?ను బీఎల్?వోలకు అందజేయాలి. అలా చేసిన ఎన్యూమరేషన్ ఫారమ్స్‌ను బీఎల్?వోలు క్షుణ్ణంగా పరిశీలించి ఓటును నిర్ధారిస్తారు.

#### బీఎల్ఏలకు శిక్షణ

ఇందుకు గాను హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో 4,062 పోలింగ్ స్టేషన్లలో 47,36,669 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో ఇప్పటికే 22 లక్షల 9 వేల 647 మంది ఓటర్లు మ్యాపింగ్ చేశారు. ఇంకా 25 లక్షల 27 వేల 22 మంది ఓటర్లను మ్యాపింగ్ చేయాల్సి ఉంది. వీరందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసేందుకు జిల్లావ్యాప్తంగా 4,062 మంది బీఎల్?వోలను నియమించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన 10,901 మంది బీఎల్ఏలను నియామకం పూర్తి చేసి వారికి తగిన శిక్షణ ఇచ్చారు.

ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు

ఓఆర్ఆర్ లోపల ఉండే రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి నియోజకవర్గాల్లోని ఓటర్ల సమగ్ర సర్వేకు ఆ జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీఎల్?వో, బీఎల్?ఏలకు శిక్షణ ఇచ్చారు. అయితే తన ఓటు ఎక్కడ ఉంచుకోవాలనేది పూర్తి స్వేచ్ఛ ఓటరుకే ఉందని, అక్కడ మాత్రమే ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వాల్సి ఉందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. హైదరాబాద్?లో చాలా మంది ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఉన్న వారు ఇంతకు ముందు ఓటు హక్కు వినియోగించుకున్న ప్రాంతంలోనే ఎన్యూమరేషన్ చేసుకోవాలి. తుది ఓటరు జాబితాలో వారి పేరు వచ్చాక ఒక వేళ హైదరాబాద్‌లో ఓటు వేయాలంటే ట్రాన్స్ ఫర్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.



# ఖైదీలకు ఐటీ పాఠాలు

### - విశాఖ సెంట్రల్ జైలు ఆలోచన

**టి మీడియా ,జూన్ 24 , విశాఖ :** జైలు అంటే కేవలం శిక్ష అనుభవించే చీకటి గది మాత్రమే కాదు చేసిన తప్పును తెలియజేసి సన్మార్గులుగా మార్చే సంస్కరణాలయం అని నిరూపిస్తోంది ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ. ఆ దిశలో విశాఖ సెంట్రల్ జైలు అధికారులు వేసిన ఒక అడుగు ఇప్పుడు మంచి మార్పు దిశగా సాగుతోంది. ఖైదీలు విడుదలయ్యాక సమాజంలో తలెత్తుకుని బతికేలా కార్పొరేట్ స్థాయి ఐటీ నైపుణ్యాలను అందిస్తూ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. ఇంతకీ ఏంటా శిక్షణా కార్యక్రమం? ఖైదీలు ఏమంటున్నారు? ఈ కథనంలో చూద్దాం.

#### విశాఖ సెంట్రల్ జైలు వేదికగా ఐటీ శిక్షణ

**దాదాపు 1600** మంది ఖైదీలతో ఉన్న వైజాగ్ సెంట్రల్ జైలు ఇప్పుడు అద్భుతమైన స్కిల్ హబ్‌గా మారింది. ఖైదీలలో మార్పు తీసుకురావాలనే ఉన్నత లక్ష్యంతో విశాఖ సెంట్రల్ జైలు వేదికగా ఐటీ శిక్షణా కేంద్రం ప్రారంభమైంది. జైలుకు వచ్చేవారిలో 18నుంచి 35ఏళ్ల లోపు ఉన్న యువకులే ఎక్కువ. ముఖ్యంగా గంజాయి లాంటి కేసుల్లో చిక్కుకుని, సరైన ఉపాధి లేక తప్పుదారి పట్టిన వారి భవిష్యత్తును మార్చాలని జైళ్ల శాఖ గట్టిగా నిశ్చయించుకుంది. జైళ్ల శాఖ డీజీ బాలసుబ్రహ్మణ్యం దిశానిర్దేశంలో జైలు సూపరింటెండెంట్ మహేష్‌బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ సూర్యకుమార్ వంటి బీటెక్ గ్రాడ్యుయేట్ అధికారుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ ఐటీ కోర్స్. ఖైదీలు శిక్ష పూర్తి చేసుకుని బయటకు వెళ్లినప్పుడు సమాజంలో గౌరవప్రదమైన పౌరులుగా, సొంత కాళ్లపై నిలబడేలా చేయడమే ఈ వినూత్న కార్యక్రమం అసలైన లక్ష్యం



#### మొదటి బ్యాచ్‌లో 30 మంది ఖైదీల ఎంపిక

ఈ వినూత్న ప్రయోగం కోసం ఆఫీస్ అసిస్టెంట్ అనే ప్రత్యేకమైన ఐటీ ఆధారిత కోర్సును డిజైన్ చేశారు. విశాఖలోని స్కిల్ డెవలప్మెంట్ ఇన్‌స్టిట్యూట్-రాణక్ష్మీ సహకారంతో ఈ శిక్షణ అందిస్తున్నారు. పారిశ్రామిక రంగానికి, కార్పొరేట్ ఆఫీసులకు ప్రస్తుతం ఎలాంటి కంప్యూటర్ అప్లికేషన్లు, ఆఫీస్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు అవసరమో వాటన్నింటినీ ఇక్కడి ఖైదీలకు నేర్పిస్తున్నారు. మొదటి బ్యాచ్‌లో 30 మంది ఖైదీలను ఎంపిక చేశారు. వీరిలో ఎక్కువగా రిమాండ్ ఖైదీలు, గంజాయి, మత్తు పదార్థాల కేసుల్లో చిక్కుకుని జీవితాలను పాడుచేసుకుంటున్న యువతను ఎంపిక చేశారు. శిక్షణపై రిమాండ్ ఖైదీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

#### ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ

ఖైదీలకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్ కూడా ఓ ఖైదీనే కావడం ఇక్కడ విశేషం. ఒక కేసులో శిక్ష పడి జైలుకి వచ్చిన ఉన్నత విద్యాధికుడైన వ్యక్తి ప్రతిభను గుర్తించి ఆయనకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ ఇప్పించారు. ఆయనే ఇక్కడ లెక్చరర్.

#### అధికారిక సర్టిఫికెట్ లభిస్తుంది

రెండు నెలల వ్యవధి ఉండే ఈ కోర్సు కాలంలో ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ అప్లికేషన్లు, కార్యాలయ పరిపాలన, డిజిటల్ కమ్యూనికేషన్, ఆధునిక ఆఫీస్ పరికరాల నిర్వహణ వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇస్తున్నారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారికి రాణక్ష్మీ విశాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ గుర్తింపు గల అధికారిక సర్టిఫికెట్‌ను అందజేస్తారు. దీనిపై ఎక్కడా జైలు శిక్షణ అని ఉండదు కాబట్టి బయట ఉద్యోగాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని జైలు అధికారులు చెబుతున్నారు. విశాఖ సెంట్రల్ జైలు అధికారులు చేపట్టిన ఈ వినూత్న అడుగు రాష్ట్రంలోని మిగతా జైళ్లకు కూడా ఆదర్శంగా నిలవనుంది.



## ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యంగా వ్యవహస్తే క్షమించేది లేదు

### జూమ్ సమావేశంలో రేవంత్ రెడ్డి

**టిమీడియా, జూన్24, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్?ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా పేదలు, బడుగు బలహీన వర్గాలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇవాళ జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్?లు, బీఎల్ఏలు, సర్పంచ్‌లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు ప్రతి అర్హత గల ఓటును కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం రాష్ట్రంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. ఈ ప్రక్రియను సీరియస్?గా పరిగణిస్తోంది. ఇవాళ ఉదయం జరిగిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి,

3లో

## నెలల్లోనే పెళ్లి- ఇంతలోనే వెక్కిరించిన విధి

### - అగ్నిప్రమాదంలో ప్రేమ జంట మృతి

**టి మీడియా ,జూన్ 24 ,ఢిల్లీ బ్యూరో :** ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలోని అలీగంజ్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం 15 కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది. మృతుల్లో ఒక ప్రేమ జంట కూడా ఉండటం అందరినీ కన్నీరు పెట్టిస్తోంది. త్వరలోనే వివాహ బంధంతో ఒక్కటవ్వాలని కలలు కన్న ఆ కాబోయే దంపతుల కలలు ఛిద్రమయ్యాయి. ఇరువురూ అగ్నికీలల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాలు తీవ్ర శోకంలో మునిగిపోయాయి.హజ్రత్‌గంజ్ పరిధిలోని మార్టిన్‌పుర్వా గ్రామానికి చెందిన 25 ఏళ్ల నీలేశ్ కుమార్ ఈ ప్రమాదంలో మరణించాడు. లఖ్‌నవూలోని భైంసా కుండ్ వద్ద అతడి అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఈ విషాద ఘటనతో గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. నీలేశ్ కుమార్, బెంగాల్‌కు చెందిన అనామిక సామంత అనే యువతి కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమకు ఇరు వైపులా పెద్దలు ఒప్పుకున్నారు. కేవలం 15 రోజుల కిందటే పెళ్లి గురించి కూడా మాట్లాడుకున్నారు. వచ్చే ఏడాది మార్చిలో వివాహం జరిపించాలని నిర్ణయించారు. అక్టోబరులో పెళ్లి పనులు ప్రారంభించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. కానీ అనూహ్యంగా జరిగిన అగ్ని ప్రమాదం వారి జీవితాల్ని అర్ధంతరంగా ముగించింది. నీలేశ్, అనామిక ఇద్దరూ ప్రమాదం జరిగిన అలీగంజ్ భవనంలోని యానిమేషన్ స్టూడియోలోనే పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం ఎప్పట్లానే డ్యూటీకి వెళ్లిన ఇద్దరినీ అగ్నికీలలు ఆవహించాయి. ఒక్క ప్రమాదం వారి జీవితాలతో పాటు కలల్ని కూడా బూడిద చేసింది.



#### విధి మరోలా తలచింది- నీలేశ్ వదిన

'తన కలలు సాకారం అయ్యాకే పెళ్లి చేసుకుంటానని నీలేశ్ తరచూ చెప్పేవాడు. ఇది ప్రేమ వివాహం. ఇద్దరూ ఒకరినొకరు ప్రేమించుకున్నారు. కుటుంబ సభ్యులు కూడా వారి నిర్ణయానికి మద్దతు తెలిపారు. కానీ విధి వేరేలా తలచింది.' అని నీలేశ్ వదిన రేణు దేవి ఆవేదన వ్యక్తం చేశారు. నీలేశ్?కు ఇద్దరు అన్నలు, ఒక సోదరి ఉన్నారు. ఇద్దరు సోదరులకు ఇప్పటికే వివాహం జరిగింది. నీలేశ్ తల్లి ఇప్పటికే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నారు. అతని సోదరుల్లో ఒకరు బారాబంకీలో నివసిస్తుండగా, మరొకరు మార్టిన్ పుర్వాలో ఉంటున్నారు. బాధ్యతాయుతంగా ఉండే నీలేశ్ తమ కుటుంబానికి ఎంతో అండగా ఉండేవాడని రేణు దేవి గుర్తు చేసుకున్నారు. కానీ రోజులానే ఇంటి నుంచి బయటికి వెళ్లిన అతడికి అదే

3లో

## సామాన్య ప్రజలపై సన్నబియ్యం పిడుగు

### - 20 శాతం పెరిగిన ధరలు!

### -మిల్లర్ల అక్రమ నిల్వతో

**టిమీడియా, జూన్24 ,హైదరాబాద్ బ్యూరో:** గ్యాస్, ఇంధన, నిత్యావసర సరకుల ధరల పెరుగుదలతో లబోదిబోమంటున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఇప్పుడు మరో పిడుగు పడింది. అదే సన్నబియ్యం. గడిచిన ఇరవై రోజుల్లో వీటి ధర ఏకంగా 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మిల్లర్లు, బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ, బీపీటీ వంటి సన్నాల రకాలపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.పలు రాష్ట్రాల్లో వరి ఉత్పత్తి తగ్గడం, తెలంగాణలో ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయడం వంటి కారణాలతో మార్కెట్లోకి వచ్చే ధాన్యం తగ్గిపోయింది. ఇవే ధరలు పెరగడానికి ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో కొందరు మిల్లర్లు సన్నబియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో బియ్యం ధరలకు రెక్కలొచ్చి క్వింటాకు ఏకంగా రూ.800 నుంచి రూ.1000 వరకు ఎగబాకాయి. గతంలో కిలో రూ.46 నుంచి రూ.55 ఉంటే ఇప్పుడు బాయిల్డ్?, రారైస్, తక్కువ రకం, ప్రీమియం క్వాలిటీని బట్టి రూ.55 నుంచి రూ.63కు పెరిగాయి.



#### వివిధ రాష్ట్రాల్లో తగ్గిన సాగు

మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక లాంటి పలు రాష్ట్రాల్లో గతంలో కంటే సన్నాల సాగు తగ్గినట్లు మిల్లర్లు, బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. భారీ డిమాండ్ ఉండే జేఎస్ఆర్ రకం మహారాష్ట్రలో అత్యధికంగా పండిస్తున్నారు. ఈసారి అక్కడ దిగుబడి తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణమని రా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి వెల్లడించారు. తుంగభద్ర జలాశయానికి మరమ్మతుల కారణంగా కర్ణాటక ప్రభుత్వం యాసంగిలో క్రాప్? హాలిడే ప్రకటించింది. ఫలితంగా రాయచూరు, బళ్లారి, కొప్పళ తదితర జిల్లాల్లో వరిసాగు నీటి వసతి లేని కారణంగా నిలిచిపోయింది. అక్కడి వ్యాపారులు నారాయణపేట, గద్వాల, నిజామాబాద్, బాన్సువాడ, బోధన్ ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో సన్నధాన్యం కొనుగోలు చేశారు. బెంగళూరు సహా కర్ణాటకలోని వివిధ మార్కెట్లకు తరలించడంతో రాష్ట్రంలో సన్నబియ్యం కొరత ఏర్పడుతోందని వ్యాపారులు చెబుతున్నారు.

#### ప్రభుత్వం వద్ద 10 లక్షల టన్నుల నిల్వలు

గతంలో దొడ్డు బియ్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు, సన్నాలు ప్రైవేటు మార్కెట్లోకి వెళ్లేవి. ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుండటంతో ఖరీఫ్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే భారీ స్థాయిలో వెళ్లింది.

3లో

# బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆర్ఎంపీ రాజు మృతి

**పోలంపల్లిలో విషాద ఛాయలు..**

**కన్నీటి వీడ్కోలు**



**టీ మీడియా,జూన్24,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రాజు (38) బ్రెయిన్ స్ట్రోక్‌తో బుధవారం మృతి చెందారు.ఆయన మృతితో పోలంపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రెండు నెలల క్రితం రాజుకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చికిత్స పొందుతున్నారు.కొంతకాలం వైద్యం అనంతరం ఆరోగ్యం మెరుగుపడటంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.అయితే ఇటీవల మరోసారి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించారు.కుటుంబ సభ్యులు సుమారు రూ.25 లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు.వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా,అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు.ఆర్ఎంపీగా ఎన్నో ఏళ్లుగా పోలంపల్లి,పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించిన రాజు అందరి అభిమానాన్ని చూరగొన్నారు.అర్ధరాత్రి అయినా,ఆపదలో ఉన్నవారికి వెంటనే స్పందించే వ్యక్తిగా మంచి పేరు సంపాదించారు.డబ్బుకంటే మానవత్వానికే ఎక్కువ విలువ ఇచ్చే రాజు మృతితో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.రాజు భౌతికకాయాన్ని సందర్శించిన ప్రజలు,స్నేహితులు,గ్రామ పెద్దలు కన్నీటి నివాళులు అర్పించారు.ఆయన మృతి గ్రామానికి తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఆయనకు భార్య,పిల్లలు ఉన్నారు.రాజు మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.




# కెసిఆర్ ముఖ్యమంత్రి ఖాయం

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా, జూన్ 24, వనపర్తి బ్యూరో :** సర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది.కార్యక్రమంలో ముఖ్యతిథులుగా సింగిరెడి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి, మెట్టు.శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని బూత్ లెవెల్ ఏజెంట్లకు సర్ ప్రక్రియను సోదాహరణంగా వివరించారు.సర్ కార్యక్రమం 3నెలల పాటు జరగనుందని మొదటి నెల చాలా ప్రాముఖ్యమైనది కాబట్టి పార్టీ ఏజెంట్లతో పాటు నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.ఓటర్ల సవరణ కార్యక్రమంతో పాటు ఎక్కడిక్కడ ప్రజా సమస్యలు గుర్తించి పార్టీ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూఆరు నూరైనా మళ్ళీ కె.సి.ఆర్ కావడం తధ్యం.కె.సి.ఆర్ ని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషిచేద్దాం.నాయకులు కూడా తప్పనిసరిగా సర్ ప్రక్రియలో పాల్గొనాలి.బూతు లెవల్ ఏజెంట్లకు పార్టీలో ప్రాధాన్యం.మళ్ళీ నిరంజన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు .ఈ సమావేశములో గట్టు యాదవ్ , బి.లక్ష్మయ్య, వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, నందిమల్ల.అశోక్,కృష్ణానాయక్,రఘుపతిరెడ్డి,కర్రెస్వామి,వనం.రాములు,దిలీప్ రెడ్డి, కె.మాణిక్యం,బి.బాలరాజు,వేణు యాదవ్, రాళ్ళ. కృష్ణయ్య,శివరామ్ రెడ్డి, వెంకట్ స్వామి , గంధం.పరంజ్యోతి,ఆవుల. రమేష్ పెద్దింటి. వెంకటేష్, రాజశేఖర్,ఎద్దుల. సాయికుమార్,వెంకట్ సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్,మతీన్,సునీల్ వాల్మీకి,చిట్యాల.రాము,హేమంత్ ముదిరాజ్, వడ్డే.రమేష్, మహేశ్వర్ రెడ్డి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## చెడు అలవాట్లకుదూరంగా ఉండాలి : సిఐ సంజీవ్.

**టీ మీడియా ,జూన్ 24, కూసుమంచి:**జీవితములో మంచి భవిష్యత్తు ఉన్న యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంజీవ్ సూచించారు. కూసుమంచి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణములో యాంటీ డ్రెస్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. యాంటీ డ్రగ్స్ పై రూపొందించిన వీడియోను ఈ సందర్భంగా సదస్సులో ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో సిఐ సంజీవ్, కూసుమంచి మండల తహసిల్దార్ సైదులు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడితే శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని వారి పేర్కొన్నారు. చెడు రుగ్మతలకు బానిసలు అయితే యువత భవిష్యత్తు అంధకారమవుతుందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, డ్రగ్స్ కు సంబంధించిన విషయం తెలిసినవారు వెంటనే తమకు తెలపాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, తెలిపారు ప్రధానంగా విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సిఐ సంజీవ్ తహసిల్దార్ సైదులు కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎస్సై నాగరాజు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## దేవాలయ భూముల కౌలు వేలం పాట



**టీ మీడియా, జూన్ 24,దమ్మపేట:**దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానము భూమూల కౌలు వేలం పాటను బుధవారం ఖమ్మం దేవాలయం ఇన్స్పెక్టర్ ఆనంద్, దేవాలయం ఈవో సూర్య ప్రకాష్ రావు నిర్వహించారు. ఈ వేలం పాటలో దమ్మపేట మండలంలోని రైతులు పాల్గొన్నారు. ముందుగా శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం 11 ఎకరాల వ్యవసాయ భూములకు మూడు సంవత్సరాల కాలానికి కౌలు వేలం పాట జరగ్గా మొద్దులగూడెం గ్రామానికి చెందిన జువ్వా రాంబాబు ఒక సంవత్సరానికి రూ.2,80,000/- ల చొప్పున దక్కించుకున్నారు.అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానం 11.09 ఎకరముల భూములను కౌలుకు వేలం పాట వేయగా దమ్మపేట గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్వరావు ఒక సంవత్సరానికి రూ.1,35,000/- లకు దక్కించుకున్నారు. ఈ వేలం పాట కౌలు మూడు సంవత్సరాలు ఉంటుందని, ప్రతి సంవత్సరం రూ.1,35,000/- రూపాయలు చొప్పున చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ పానకాల సత్యనారాయణ, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానం పసుమర్తి సత్యనారాయణ (సత్తిపండు), దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాకనాటి శ్రీనివాసరావు,చిన్నశెట్టి రమేష్, మండలంలోని రైతులు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా విగ్రహాన్ని ప్రతిష్టించాలి

**-ఊకా.బుల్లి కొండాలు దొర..**



**టీ.మీడియా,జూన్24,చింతూరు**: చింతూరు ఐటిడిఏ ముందు ఆదివాసి పోరాటయోధుడు బిర్స ముండా విగ్రహాన్ని ప్రతిష్టాపన చేయాలని, అలాగే ఐటీడీఏలో గిరిజన సంస్కృతి పై మ్యూజియం ను ఏర్పాటు చేయాలని, బి జె పి పార్టీ జిల్లా అధ్యక్షులు( పోలవరం) పేర్కొన్నారు., బిర్స ముండా ను గుర్తించింది బిజెపి పార్టీయే నని అన్నారు.ఆదివాసి అమరవీరువైన కారం తమ్మనదొర, సన్న. తమ్మన దొరలు ఏజెన్సీ లో అల్లూరి సీతారామ రాజు నాయకత్వంలో,స్వాత్రం త్య పోరాటం లో గిరిజనుల పక్షాన బిటీష్ వారికి వ్యతి రేఖంగా పోరాడిన చరిత్ర గలదని,. అందులో భాగంగా సున్నం తమ్మన దొర విగృహం. ఒరిస్సాలోని . కొండపాడులో,బిర్సముండా విగ్రహం పాడేరులో ఏర్పాటు చేసిందన్నారు . బుధవారం చింతూరు లో జరిగిన సమావేశం లో గిరిజన మోర్చరాష్ట్ర కమిటి సమావేశంలో బుల్లి కొండాలుదొర,రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్,స్వప్న, ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు పాయం వెంకయ్య,కుంజం సత్యనారాయణ, నోముల రామారావు కరక పవన్ ముత్యాల రాంబాబు, బట్ట లక్ష్మణ్, శ్యామ్, సీనియర్ నాయకులు కారంధారయ్య, డివిఎస్ రమణారెడ్డి, ఉయకరత్తయ్య, జిల్లా కార్యదర్శులు మోదుగు పెరమయ్య, బొర్రా కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# 5 మార్గాల్లో కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

**-నగరంలో డీజిల్ బస్సులు కనిపించవ్..**

**టిమీడియా, జూన్24 ,హైదరాబాద్ బ్యూరో;** హైదరాబాద్ వాసులకు టీజీఎస్ఆర్టీసీ తీపికబురు అందించింది. మరికొన్ని కొత్త ఎలక్ట్రిక్ బస్సులను త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. 37 ఎలక్ట్రిక్ బస్సులను నూతనంగా ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ వాహనాలు నగారానికి చేరుకోగా.. ప్రయాణికుల కోసం సర్వీసులు నడిపేందుకు కొంత సమయం పట్టే అవకాశముందని తెలుస్తోంది. ఆలస్యం కావడానికి ప్రధాన కారణం డ్రైవర్ల కొరతేనని తెలుస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు అర్హత కలిగిన డ్రైవర్లు అందుబాటులో లేరు. డ్రైవర్లకు మెడికల్ టెస్టులు,డ్రైవింగ్ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కానీ వీటిల్లో చాలామంది అర్హత సాధించలేకపోవడం వల్ల డ్రైవర్ల నియామకంలో ఆలస్యం చోటుచేసుకుంటుందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

**ఈ మార్గాల్లో తిరగనున్న కొత్త బస్సులు**

ఎలక్ట్రిక్ బస్సుల్లో డ్రైవర్ల నియామకానికి పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. కానీ టెస్టుల్లో అర్హత సాధించినవారికి ప్రత్యేకంగా ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఆ తర్వాతనే వారికి ఎలక్ట్రిక్ బస్సులను నడిపే బాధ్యతలను అప్పగిస్తున్నారు. త్వరలోనే డ్రైవర్ల నియామకం పూర్తయిన తర్వాత కొత్త 37 ఎలక్ట్రిక్ బస్సులను రోడ్లపైకి తీసుకురానున్నారు. ఈ బస్సులు 5 మార్గాల్లో తిరగనున్నాయని తెలుస్తోంది. సనత్‌నగర్ నుంచి శంకర్‌పల్లి బస్ స్టేషన్, మెహిదీపట్నం టు ప్రగతినగర్. జగద్గిరిగుట్ట టు సికింద్రాబాద్, సికింద్రాబాద్ టు మియాపూర్ క్రాస్‌రోడ్, పటాన్‌చెరు బస్టాండ్ టు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ మధ్య వీటిని తిప్పనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే నగరంలో అనే మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు తిరుగుతున్నాయి. నగరంలో కాలుష్యాన్ని తగ్గించడంలో ఇవి ఉయోగపడుతున్నాయి. కాలుష్య నివారణకు చర్యలు చేపడుతున్న ప్రభుత్వం.. రానున్న రోజుల్లో డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురానుంది. ఇటీవల కూకట్ పల్లి డిపో పరిధిలో 23 ఎలక్ట్రిక్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ బస్సు 5 వేర్వేరు మార్గాల్లో సర్వీసులు అందిస్తున్నాయి. వీటికి ప్రజల నుంచి అద్భుత స్పందన వస్తోంది. దీంతో మరిన్ని బస్సులను తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**నగరంలో డీజిల్ బస్సులు కనిపించవ్..**

రాబోయే రోజుల్లో నగరంలో డీజిల్ బస్సులు అనేవి కనిపించవు. అన్ని ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిప్పేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో జనాభా పెరుగుతుండటంతో రోజురోజుకి కాలుష్యం పెరుగుతోంది. దీంతో కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్న ప్రభుత్వం.. డీజిల్ బస్సులను దశలవారీగా తొలగించనుంది. కాలం చెల్లిన డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. దీంతో భవిష్యత్తులో నగరంలో కేవలం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే సర్వీసులు అందిస్తాయి. పర్యావరణాన్ని కాపాడటంతో ఈ చర్య ఉపయోగపడనుంది.




# పెద్దపులి సంచారం..



**-11 గ్రామాలకు అలర్ట్ జారీ చేసిన అటవీ శాఖ!**

**టిమీడియా, జూన్24, ఏలూరు :** ఏలూరు జిల్లా పోలవరం మండలంలోని పాపికొండల నేషనల్ పార్క్ పరిధిలో పెద్దపులి సంచారం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల సమీపంలో పులి అడుగుజాడలు, కదలికలకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజల భద్రత దృష్ట్యా పలు ముందస్తు చర్యలు చేపట్టారు. గోదావరి నదిలో చేపల వేటతో పాటు పర్యాటక బోట్ల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. పులి కదలికలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. అవసరమైతే పులిని సురక్షితంగా బంధించి అటవీ ప్రాంతంలోకి తరలించేందుకు మత్తుమందు బృందాలు, ప్రత్యేక బోన్లను సిద్ధంగా ఉంచారు. ఉప్పారేల్లి పరిసర ప్రాంతాల్లో పులి సంచారం ఉన్నట్లు సమాచారం అందడంతో ముంజులూరు, కోటూరుపల్లి, వీరన్నపాలెం, చింతలగూడెం తదితర గ్రామాల ప్రజలను అధికారులు హెచ్చరించారు. గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలు అడవిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు సూచిస్తున్నారు.ముఖ్యంగా ఒంటరిగా అడవి మార్గాల్లో తిరగవద్దని, చెరువులు, వాగులు, నది ఒడ్డున చేపల వేటకు వెళ్లకూడదని తెలియజేస్తున్నారు. పశువులను బయట ప్రదేశాల్లో కట్టేయకుండా రాత్రివేళ భద్రత కలిగిన పాకల్లో ఉంచాలని సూచించారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో తగినంత వెలుతురు ఉండేలా లైట్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు అవసరం లేకుండా బయట సంచరించవద్దని కూడా సూచనలు జారీ చేశారు. పులి కదలికలపై నిఘా కొనసాగుతోందని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అటవీశాఖ అధికారులు తెలిపారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా అధికారులకు సహకరించాలని కోరారు. అయితే జిల్లాలో పెద్దపులి సంచారం వార్తలు వ్యాపించడంతో పరిసర గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. అధికారులు చేపడుతున్న చర్యలతో పులిని సురక్షితంగా గుర్తించి అడవిలోకి మళ్లిస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# వచ్చే నెల నుంచే మహిళలకు పింఛన్ల పంపిణీ

**-మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



**టిమీడియా, జూన్23, ,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలోని నిరుపేద, ఒంటరి మహిళలకు రేవంత్ రెడ్డి సర్కార్ సరికొత్త ఆర్థిక భరోసా కల్పించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని అర్హులైన ఒంటరి మహిళలకు వచ్చే నెల (జూలై 2026) నుంచి సరికొత్తగా పింఛన్లు అందించే పంపిణీ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సంచలన ప్రకటన చేశారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని బుధవారం (జూన్ 24, 2026) ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ ఈ కీలక అప్‌డేట్ ఇచ్చారు.

**కడ్తాల్ వేదికగా మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు**

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. “ఇందిరమ్మ రాజ్యంలో మహిళల సంక్షేమానికే మా మొదటి ప్రాధాన్యత. సమాజంలో ఎటువంటి ఆసరా లేక ఇబ్బందులు పడుతున్న ఒంటరి మహిళలను గుర్తించి, వారికి వచ్చే నెల నుంచే పింఛన్ల మంజూరు ప్రక్రియను గ్రౌండ్ లెవల్‌లో ప్రారంభించబోతున్నాం. మహిళల ఆర్థిక సాధికారతకు, వారి ఆత్మగౌరవ రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.”

**అనర్హుల ఏరివేత వేగవంతం**

ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఆసరా పింఛన్ల ప్రక్షాళనపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అన్ని వర్గాల (వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులు)కు కలిపి మొత్తం 42 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. పింఛన్ల బడ్జెట్ భారం కాకుండా, నిజమైన పేదలకు పూర్తి న్యాయం చేయాలనే ఉద్దేశంతో.. గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా పింఛన్లు పొందుతున్న అనర్హులను గుర్తించే ఏరివేత ప్రక్రియను ప్రభుత్వం అత్యంత వేగవంతం చేసింది. క్షేత్రస్థాయి పరిశీలన ముగిసిన వెంటనే అనర్హుల స్థానంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఒంటరి మహిళలు, ఇతర లబ్ధిదారులకు కొత్త పింఛన్ కార్డులను అందజేయనున్నారు.

# మహారాష్ట్రలో భారీ వర్షాలు

**- విరిగిపడిన కొండచరియలు- కూలిన చెట్లు**




**టిమీడియా, జూన్24, ,హైదరాబాద్ బ్యూరో:** మహారాష్ట్రలోని ముంబయి, థానే, పాల్ఘర్ జిల్లాల్లో గత 24 గంటలుగా కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మాల్షేజ్ ఘాట్‌లో స్వల్ప కొండచరియలు విరిగిపడగా, జిల్లాలో పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. ఇదిలా ఉండగా ముంబయి, ఠానే, రాయ్‌గఢ్, పాల్ఘర్, సింధుదుర్గ్ జిల్లాలోలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

**మల్షేజ్ ఘాట్‌లో కొండచరియలు**

థానే జిల్లా రెసిడెంట్ డిప్యూటీ కలెక్టర్ సందీప్ మానే తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య మల్షేజ్ ఘాట్‌లోని ‘వాష్ పాయింట్’, ‘అంబ్రెల్లా పాయింట్’ మధ్య కొండచరియలు విరిగిపడ్డాయి. ఘటన సమాచారం అందుకున్న వెంటనే అధికారులు భూమి తవ్వే యంత్రాలను ఘటనాస్థలికి తరలించారు. కొద్దిసేపట్లోనే శిథిలాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.గత 24 గంటల్లో థానే జిల్లాలో మొత్తం 27 ఫిర్యాదులు నమోదయ్యాయని ప్రాంతీయ విపత్తు నిర్వహణ విభాగం (ఆర్‌డీఎంసీ) చీఫ్ యాసిన్ తడ్వీ వెల్లడించారు. వీటిలో 18 చెట్లు లేదా చెట్ల కొమ్మలు కూలిపోవడానికి సంబంధించినవి కాగా, మరో నాలుగు అగ్నిప్రమాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. బుధవారం ఉదయం థానే నగరంలోని చారాయ్ ప్రాంతంలో ఒక భారీ చెట్టు రహదారి పక్కన నిలిపి ఉంచిన రెండు కార్లపై కూలిపోయింది. దీంతో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. చెట్టు కూలిన ఘటనలో ఎవరూ గాయపడకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే విపత్తు నిర్వహణ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని చెట్టును తొలగించే పనులు చేపట్టారు. బుధవారం ఉదయం 8.30 గంటలతో ముగిసిన 24 గంటల్లో థానే నగరంలో 77.97 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**ముంబయిలో భారీ వర్షం**

మంగళవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నగరంతో పాటు నవీ ముంబయిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కోపర్ ఖైరానే-గన్‌సోలి స్టేషన్ల మధ్య రైలు పట్టాల కింద మట్టి కొట్టుకపోవడంతో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. ప్రస్తుతం అక్కడ ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. దాదర్ స్టేషన్‌లో రైలు పట్టాలపై నీరు నిలిచింది. విక్రోలి వెస్ట్‌లో రిటైయినింగ్ వాల్ కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనేక చోట్ల రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వరద నీరు భారీగా చేరడంతో అంధేరీలోని అండర్‌పాస్‌లో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. నవీ ముంబయిలోని భాజీ మార్కెట్‌లోకి నీరు చేరడంతో నిత్యావసర వస్తువుల రవాణాకు అంతరాయం ఏర్పడింది. గత 24 గంటల్లో 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ వెల్లడించింది.మహారాష్ట్రలో రానున్న రోజుల్లో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో థానే, పాల్ఘర్ జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. కొండచరియలు విరిగిపడే ప్రాంతాలు, చెట్లు కూలే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## ఆర్థిక సాయం చేసిన గ్రామస్తులు

**టీ మీడియా, జూన్ 24, పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చిలిమిల్ల గ్రామానికి చెందిన అవుల వెంకటేష్ గౌడ్ కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి ఆసుపత్రిలో చేరగా కుటుంబ సభ్యుల సహాయార్థం గ్రామస్థులు ఆర్థిక సహాయంగా 65000 వేలు ఇచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు వారి కుటుంబ సభ్యుల దగ్గర ఉన్న డబ్బులు చికిత్స కోసం ఖర్చు చేయగా చికిత్స కు ఇంకా అవసరం ఉన్నాయి దీంతో బాధితుడి కుమారుడు ఆవుల భరత్ గౌడ్ తన స్వంత గ్రామం చెలిమిల్ల గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూపులో తమకు ఆర్థిక సాయం అందించాలని వేడుకుంటూ వాట్సాప్ మెస్సేజ్ పోస్టు చేయగా గ్రామస్థులు స్పందించారు ఫోన్ పే ద్వారా వారి కుటుంబానికి తోడుగా ఉన్నామంటూ ఇలాంటి ఆపద సమయంలో ప్రతి ఒక్కరు విశాల హృదయంతో స్పందించి తమ కుటుంబానికి అండగా ఉన్నారంటూ వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందజేసిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థికి మాజీ మంత్రి ఆర్థిక చేయూత

**టీ మీడియా, జూన్ 24 ,పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సూగురు గ్రామానికి చెందిన రాజు సునీతల కుమార్తె మానస రెండు ఏళ్లుగా బి ఎస్ సి నర్సింగ్ చేస్తుంది ఒక పేద కుటుంబంలో జన్మించిన విద్యార్థికి చదువుపై ఎంతో ఆసక్తి ఉన్నప్పటికీ పాఠశాల ఫీజులు పుస్తకాలు యూనిఫాం ప్రయాణ ఖర్చులు వంటి అవసరాలను తీర్చడం కష్టమవుతుందని ఆర్థిక సమస్యల కారణంగా మానస చదువును వదిలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్ విషయం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి చేరవేర్చారు .గత సంవత్సరం ఆమె చదువులకు అయ్యే ఖర్చులు ఇచ్చి ఈ సంవత్సరం కూడా అకాడమిక్ ఇయర్ స్టార్ట్ అవ్వడం తో ఆమె చదువులకు కావాల్సిన డబ్బులను సమాకూర్చి ఆమెకు ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మండల అధ్యక్షులు వనం రాములు మాజీ మున్సిపల్ చైర్మన్ కర్రెస్వామి పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి ముఖ్య నాయకులు రాజశేఖర్ వెంకటేష్ గోవిందు నాయుడు వడ్డె రమేష్ మధు మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

**టీ మీడియా, జూన్ 24 పెబ్బేరు:**పెబ్బేరు పట్టణంలో ఓటరు జాబితాను మరింత ప్రామాణికంగా పారదర్శకంగా రూపొందించేందుకు చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెబ్బేరు తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి అన్నారు ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో రెవెన్యూ సిబ్బంది బూత్ స్థాయి అధికారులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం ఓటర్ల పేర్లను తొలగించేందుకు కాదని ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు చేపడుతున్న ప్రక్రియ అని తెలిపారుఓటరు జాబితాను మరింత పారదర్శకంగా రూపొందించనున్నట్లు తెలిపారు ప్రజలు యువత ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి రెవెన్యూ అధికారులు బీఎల్ వోలు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ద్యారపోగు వెంకటేష్



**టీ మీడియా, జూన్ 24, వనపర్తి బ్యూరో :** వనపర్తి మున్సిపల్ పరిధిలో 21వ వార్డుకు చెందిన ద్యారపోగు ఈశ్వరమ్మ చాలా రోజులుగా ఆరోగ్యం బాగు లేక హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 21 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్, కొమ్ము నవీన్, ద్యారపోగు శేఖర్,ద్యారపోగు బాలమ్మ అందరు కలిసి మరణించిన ద్యారపోగు ఈశ్వరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది.



## మూతపడ్డ స్కూల్‌కు మళ్లీ జీవం

### నాలుగు సంవత్సరాల తరువాత పునఃప్రారంభం

**టీ మీడియా, జూన్ 24, వనపర్తి బ్యూరో :** పానగల్ మండలం నిజామాబాద్ గ్రామంలో ఎన్నో రోజులుగా మూతపడ్డ ఉన్న పాఠశాల బుధవారం నాడు తిరిగి పునఃప్రారంభమైంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, నిజామాబాద్ గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య పాఠశాలలో విద్యా కార్యకలాపాలు తిరిగి పునః ప్రారంభించారు. విద్యార్థులు పుస్తకాలు, కలం పట్టుకుని తరగతి గదుల్లోకి అడుగుపెట్టడంతో పాఠశాల ప్రాంగణం మళ్లీ సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి రవి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూతపడ్డ స్కూల్ తిరిగి పునః ప్రారంభం కావడంతో చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధి పనులు కోసం సహాయ సహకారం అందిస్తానని స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించి విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వ పాఠశాలను సౌకర్యవంతంగా తీర్చిదిద్ది గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాఠి లక్ష్మి, ఉప సర్పంచ్, వరలక్ష్మి, పానగల్ ఎంఈఓ, ఆనంద్ కేతపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనంత రామ్ రెడ్డి వార్డు మెంబర్లు, బాలస్వామి జె,రామకృష్ణ, సరోజ, కిట్టు, మాజీ సర్పంచ్, ఆంజనేయులు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం..

### విద్యార్థులకు ఎస్సై బైరు.గోపి అవగాహన

**టీ మీడియా,జూన్24,సింగరేణి(కారేపల్లి):**యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కారేపల్లి ఎస్సై బైరు.గోపి సూచించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మండలంలోని పేరుపల్లి పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్సై బైరు.గోపి మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని,వాటి ప్రభావం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం,సమాజంపై కూడా తీవ్రంగా పడుతుందని హెచ్చరించారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా,విక్రయాలు,వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుపై దృష్టి సారించాలని,విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు.ఏకాగ్రత,క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని ఎస్సై బైరు గోపి పేర్కొన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు యువతలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.




## భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం

### -శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి

**టీ మీడియా, జూన్ 24, వనపర్తి బ్యూరో :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యార్థి భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని, యువతను విస్మరిస్తే బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఛాత్రోన్ కి గుంజ్" నినాదంతో విద్యార్థుల సమస్యలపై గళమెత్తాలన్నారు .ఇప్పటికే పార్టీలకు అతీతంగా విద్యార్థులు దేశ రాజధానిలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్న సంగతులను గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్యకు విశేష ప్రాధాన్యత ఇస్తూ కులాలకు అతీతంగా ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్, స్పోర్ట్స్ అథారిటీ యూనివర్సిటీ, నెలకొల్పేందుకు కృషి చేస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి,పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్,
తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, బి కృష్ణ, ధనలక్ష్మి, సుఖేందర్ రెడ్డి, వాల్య నాయక్, శరవంద, పాండు సాగర్, నందిమల్ల చంద్రమౌళి, పలువురు పాల్గొన్నారు.

## నెలల్లోనే పెళ్లి- ఇంతలోనే వెక్కిరించిన విధి

చివరి రోజు అవుతుందని ఎవరూ ఊహించలేదని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది సమయానికి వచ్చి ఉండి, భవనంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేసి ఉంటే 15 మంది ప్రాణాలు దక్కేవని చెబుతున్నారు.

**నలుగురు నిందితులకు జుడీషియల్ కస్టడీ**

ఇక ఈ ఘోర ప్రమాదానికి కారణంగా పేర్కొంటున్న నలుగురు నిందితులకు లఖ్‌నవూ కోర్టు మంగళవారం రోజు జుడీషియల్ కస్టడీ విధించింది. వీరిపై భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద వేర్వేరు కేసులు నమోదయ్యాయి. వీరిలో భవన యజమాని, గేమింగ్ జోన్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్/ఆపరేటర్, ఐటీ నెట్?వర్కింగ్ ప్రొఫెషనల్, సంస్థ నిర్వాహకుడు ఉన్నారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రమాదంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతోంది.

**రూ. కోటి పరిహారానికి అఖిలేశ్ యాదవ్ డిమాండ్**

మరోవైపు అగ్ని ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు కనీసం రూ. 1 కోటి చొప్పున పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్. నిర్లక్ష్యం, భద్రతా నిబంధనల వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు.

# జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం..

### బంగారాన్ని జ్యుయలరీలకు అందించిన చంద్రబాబు



**టిమీడియా, జూన్24, కర్నూలు :** కర్నూలు జిల్లా జొన్నగిరిలో ప్రతిష్టాత్మక బంగారు గనుల ప్రాజెక్టు అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించారు. ఈ గనుల ద్వారా వెలికితీసిన మొట్టమొదటి బంగారాన్ని రాష్ట్రంలోని ప్రముఖ జ్యుయలరీ సంస్థలకు సీఎం చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లభించే సహజ వనరుల ప్రయోజనాలు ఇక్కడి ప్రజలకే ముందుగా చెందాలనే ఉన్నత ఆశయంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ క్రమంలోనే తొలి విడతగా ఉత్పత్తి అయిన బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యుయలర్స్, మధుమూర్తి జ్యుయలర్స్ మరియు ఎమరాల్డ్ జ్యుయలర్స్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి స్వయంగా పంపిణీ చేశారు.

**స్థానిక వ్యాపారాలకే ప్రాధాన్యత**

ఈ గనుల తవ్వకాలను నిర్వహిస్తున్న 'జియోమైసూర్' సంస్థ ఒక కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇక్కడ వెలికితీసే బంగారాన్ని రాష్ట్రంలోని స్థానిక వ్యాపారులకే విక్రయించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్గత మార్కెట్ బలోపేతం అవ్వడమే కాకుండా, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున ఊతం లభిస్తుందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

**ఉపాధి దిశగా అడుగులు**

ఈ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ ఏర్పాటు చేసిన సిమ్యులేటర్ కేంద్రాన్ని సందర్శించారు. గనుల తవ్వకాల్లో వాడే భారీ వాహనాలను (నడపడంలో స్థానిక మహిళలకు, యువతకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అనంతరం, బంగారు ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ మైనింగ్ వాహనాలను జెండా ఊపి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ లో ట్రంప్ రోడ్డు

### -ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**టిమీడియా, జూన్24 ,హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ మహానగరంలో అంతర్జాతీయ రక్షణ, దౌత్య సంబంధాలకు ప్రతీకగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. గచ్చిబౌలి/నానక్‌రామ్‌గూడ ప్రాంతంలోని అమెరికా రాయబార కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' గా నామకరణం చేసింది. ఇందుకు సంబంధించిన అధికారిక శిలాఫలకాన్ని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ సంయుక్తంగా ప్రారంభించారు. అమెరికా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 250 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో, హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' ఉత్సవాల్లో భాగంగా ఈ రోడ్డు నామకరణ కార్యక్రమాన్ని అధికారికంగా చేపట్టారు.

**తెలంగాణ వ్యూహాత్మక అడుగు!**

ఈ ప్రత్యేక కార్యక్రమం తెలంగాణ మరియు అమెరికా దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేసింది. అమెరికా అధ్యక్షుడి పేరు మీదుగా హైదరాబాద్‌లో ఒక రోడ్డుకు నామకరణం చేయడం ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, ఐటీ హబ్‌గా ఉన్న నగర ప్రతిష్టను ప్రపంచస్థాయిలో మరింత పెంచవచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ఆకాంక్షించారు. హైదరాబాద్ కాన్సులేట్ పరిధి నుంచి ఏటా లక్షలాది మంది తెలుగు యువత ఉన్నత చదువుల కోసం, ఉద్యోగాల కోసం అమెరికాకు వెళ్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ఇరు ప్రాంతాల ప్రజల అనుబంధానికి అద్దం పడుతుందని యూఎస్ అంబాసిడర్ సెర్గియో గోర్ ప్రశంసించారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకలో పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు కూడా పాల్గొన్నారు.



## రూ.17.48 కోట్లతో రహదారుల నిర్మాణాలు

### -బోనకల్ మండలంలో అభివృద్ధి పనుల జాతర..

**మౌలిక వసతుల కల్పన: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**టిమీడియా, జూన్24,మధిర:** నియోజకవర్గ రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివృద్ధి పనుల జాతరను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించి, సుమారు రూ. 17.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు కీలక రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

**రూ. 17.48 కోట్ల నిధుల వరద: శంకుస్థాపనల వివరాలు**

మండలంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు కనెక్టివిటీ సమస్యలను పరిష్కరిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభమైన పనుల వివరాలు ఇలా ఉన్నాయి: చిరునోముల – వత్సవాయి రహదారి: రూ. 3.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ రహదారి పనులకు ఉప ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు.ముష్టికుంట్ల – గార్లపాడు రోడ్డు: రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు రూ. 5.50 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించనున్నారు.ముష్టికుంట్ల ఎస్సీ కాలనీ అంతర్గత రోడ్లు: దళితవాడల అభివృద్ధిలో భాగంగా ముష్టికుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ. 73 లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ముష్టికుంట్ల పరిధిలోని బోనకల్ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి చిరునోముల వరకు రూ. 3.30 కోట్ల అంచనా వ్యయంతో నూతన బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు.ముష్టికుంట్ల – చొప్పకట్లపాలెం రహదారి: ముష్టికుంట్ల నుంచి నాగులవంచ మీదుగా చొప్పకట్లపాలెం వరకు రూ. 4.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి పనులకు డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చెప్పారు. అందులో భాగంగానే నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం రాకతో బోనకల్ మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

## తెరుచుకున్న హర్మూజ్ జలసంధి..

లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ లో ఐదో వంతు భాగం ఈ ఇరుకైన జలసంధి గుండానే రవాణా అవుతుంది. ఫిబ్రవరి 2026 ఆఖర్లో ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సైనిక దాడులతో ఈ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. జూన్ మధ్యలో ఇరుపక్షాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ.. నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ ఇరాన్ చేసిన తాజా ప్రకటనలు సముద్ర మార్గంలో మళ్లీ ఆందోళనలను పెంచాయి.

**సంక్షోభంలో 20,000 మంది నావికులు**

అలియాంజ్ కమర్షియల్ సేఫ్టీ అండ్ షిప్పింగ్ తాజా నివేదిక ప్రకారం.. దాదాపు 29 మిలియన్ గ్రాస్ టన్నుల బరువు మోసుకెళ్తున్న 1,150 నుంచి 1,200 నౌకలు సముద్రంలోనే ఆగిపోయాయి. వీటితో పాటు దాదాపు 20,000 మంది నావికులు నెలల తరబడి నడిసముద్రంలోనే చిక్కుకుపోయి తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ఈ మానవీయ సంక్షోభాన్ని నివారించేందుకు ఒమన్ దేశం చొరవ తీసుకుని ఒక ప్రత్యేక సేఫ్ కారిడార్ ద్వారా సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. కాగా, ఈ ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు జరిగిన దాడుల్లో 40కి పైగా నౌకలు దెబ్బతినగా, 14 మంది నావికులు ప్రాణాలు కోల్పోయారు.

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కోలుకోలేని దెబ్బ**

హర్మూజ్ జలసంధి మూసివేత ప్రభావం ప్రపంచ మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇంధన కొరత భయాలతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కును దాటేశాయి. నౌకలను ఆఫ్రికా ఖండం చుట్టూ సుదీర్ఘ మార్గంలో మళ్లించాల్సి రావడం లేదా ప్రత్యామ్నాయ భూమార్గాలను ఎంచుకోవడం వల్ల రవాణా వ్యయం భారంగా మారింది. సుమారు 3 లక్షల కంటైనర్ల కార్గో అక్కడే నిలిచిపోవడంతో ప్రాంతీయ ఓడరేవులపై ఒత్తిడి పెరిగింది. ఉష్ణోగ్రతలకు దెబ్బతినే వస్తువులు, త్వరగా పాడైపోయే ఆహార పదార్థాల నష్టం కారణంగా బీమా క్లెయిమ్‌లు భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**తాజా అనిశ్చితి.. ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చ**

జూన్ చివరి వారంలో గల్ఫ్ ప్రాంతం నుండి కొన్ని నౌకల రాకపోకలు మొదలైనట్లు షిప్పింగ్ డేటా చూపిస్తోంది. అయితే, లెబనాన్ పరిణామాలను అడ్డం పెట్టుకుని ఈ మార్గాన్ని మళ్లీ మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతానికి కొన్ని నౌకలు ప్రయాణిస్తున్నాయని అమెరికా అధికారులు చెప్తున్నప్పటికీ, పూర్తిస్థాయి భద్రతపై నమ్మకం కలగడం లేదు. హర్మూజ్, సూయజ్ కాలువ వంటి సాంప్రదాయ జలమార్గాలపైనే పూర్తిగా ఆధారపడకుండా సరికొత్త ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అత్యవసర పరిస్థితిని ఈ సంక్షోభం ప్రపంచ దేశాలకు గుర్తుచేస్తోంది.

## సామాన్య ప్రజలపై సన్నబియ్యం పిడుగు

దీంతో ప్రభుత్వం వద్ద అవసరానికి మించి సుమారు 10 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. ఐదారు నెలలుగా ఈ ధాన్యం మార్కెట్లోకి రాకపోవడం కూడా ప్రస్తుత కొరతకు ఓ కారణంగా తెలుస్తోంది.

**ఇతర రాష్ట్రాలు, విదేశాలకు తెలంగాణ సన్నబియ్యం**

తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యానికి బోనస్ ఇవ్వడం, రైతులు ఆ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మిగతా రాష్ట్రాలు కూడా ఇదే తరహాలో బోనస్ ప్రకటిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. సన్నాల దిగుబడులు పెరిగి ధరలు కూడా దిగివస్తాయి. అదేవిధంగా తెలంగాణలో 5 లక్షల టన్నుల సన్న ధాన్యం వేలం పూర్తయ్యి ఈ నిల్వలు త్వరగా మార్కెట్లోకి వస్తే ధరలు వీలైనంత తగ్గే అవకాశం ఉందని దక్షిణాది రాష్ట్రాల బియ్యం ఎగుమతిదారుల అసోసియేషన్ ప్రతినిధి బీవీ కృష్ణారావు చెప్పారు. ఇదిలా ఉండగా సుమారు వెయ్యి మంది మిల్లర్లు రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలు, విదేశాలకు విక్రయిస్తున్నారని తెలిసింది.

# గ్రీన్‌కార్డు ఉన్నా దేశం నుంచి గెంటేయొచ్చు

### -అమెరికా సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**టిమీడియా, జూన్24, , ఢిల్లీ బ్యూరో :** అమెరికాలో నివసిస్తున్న గ్రీన్‌కార్డు హోల్డర్లు (గ్రీన్‌కార్డ్ కలిగి ఉన్న విదేశీయులు), శాశ్వత నివాసితులకు సంబంధించి యూఎస్ సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన, కీలకమైన తీర్పును వెలువరించింది. నైతిక దుష్ప్రవర్తన లేదా తీవ్ర నేరాలకు పాల్పడినట్లు ఆధారాలు ఉంటే, గ్రీన్‌కార్డు ఉన్నప్పటికీ వారిని దేశం నుంచి బహిష్కరించే పూర్తి అధికారాలు ప్రభుత్వానికి ఉంటాయని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ కీలక తీర్పు ద్వారా అమెరికా సరిహద్దు రక్షణ మరియు వలసల విభాగం బోర్డర్ ఏజెంట్లకు మరిన్ని విశేష అధికారాలు లభించినట్లయింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న గ్రీన్‌కార్డు హోల్డర్లు విదేశీ పర్యటనలు ముగించుకుని తిరిగి యూఎస్ వచ్చే సమయంలో.. 'ఎంట్రీ పాయింట్ల' (విమానాశ్రయాలు/సరిహద్దులు) వద్దే వారి ప్రవేశాన్ని నిరాకరించి, దేశం నుంచి వెళ్లగొట్టేందుకు ఈ జడ్జిమెంట్ పూర్తి అనుమతినిస్తోంది.ఈ చారిత్రాత్మక తీర్పు వెలువడటానికి చైనాకు చెందిన మక్ చోయ్ లూ అనే గ్రీన్‌కార్డ్ హోల్డర్ కేసు ప్రధాన కారణమైంది.

**నేరారోపణ -- విదేశీ ప్రయాణం**

చైనా పౌరుడైన మక్ చోయ్ 2007లో అమెరికా గ్రీన్‌కార్డు పొందాడు. అయితే, 2012లో న్యూజెర్సీలో అతడిపై నకిలీ ట్రేడ్‌మార్క్ దుస్తుల విక్రయానికిసంబంధించిన క్రిమినల్ అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో ఉండగానే అతడు తాత్కాలికంగా చైనాకు వెళ్లాడు.ఎయిర్‌పోర్టులో నిరాకరణ: జూన్ 2012లో అతడు చైనా నుంచి తిరిగి అమెరికా విమానాశ్రయంలో దిగగా.. బోర్డర్ అధికారులు అతడిని దేశంలోకి శాశ్వతంగా అనుమతించకుండా 'ఇమ్మిగ్రేషన్ పరోల్' కింద కఠిన షరతులతో తాత్కాలికంగా లోపలికి పంపారు. ఆ తర్వాత కోర్టులో మక్ చోయ్ తాను తప్పు చేసినట్లు అంగీకరించాడు. డిపోర్టేషన్ ఆర్డర్: దాంతో హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అతడికి దేశ బహిష్కరణ నోటీసులు జారీ చేసింది. తాను చేసిన నకిలీ ట్రేడ్‌మార్క్ నేరం 'నైతిక దుష్ప్రవర్తన' కిందకు రాదని, బోర్డర్ ఏజెంట్లు తనను ఆపేటప్పుడు తనపై నేరం రుజువు కాలేదని మక్ చోయ్ కోర్టును ఆశ్రయించాడు. సెకండ్ సర్క్యూట్ కోర్టు అతడికి అనుకూలంగా తీర్పు ఇచ్చినా.. ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లడంతో అక్కడ అతడికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఈ కేసును విచారించిన యూఎస్ సుప్రీంకోర్టు బెంచ్ 6-3 మెజారిటీతో ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. ధర్మాసనం తరపున జస్టిస్ క్లారెన్స్ థామస్ తీర్పును వెలువరిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ ప్రకారం.. ఒక గ్రీన్‌కార్డ్ హోల్డర్ దేశంలోకి తిరిగి ప్రవేశించే సమయంలో అతడు నైతిక దుష్ప్రవర్తన లేదా క్రిమినల్ నేరానికి పాల్పడ్డాడని నమ్మడానికి అధికారుల వద్ద 'బలమైన కారణం' ఉంటే సరిపోతుంది. బోర్డర్ అధికారులపై ఆ సమయంలోనే 'స్పష్టమైన, తిరుగులేని ఆధారాలను' చూపించాల్సిన భారం లేదు. తీవ్ర నేరారోపణలు ఉన్నప్పుడు వారిని 'ఇన్‌అడ్మిసిబుల్' (దేశ ప్రవేశానికి అనర్హులు) కింద పరిగణించి బహిష్కరించే అధికారం బోర్డర్ ఏజెంట్లకు ఉంటుంది." ఈ తీర్పుతో గ్రీన్‌కార్డు ఉన్నప్పటికీ అమెరికా వెలుపలికి వెళ్లి వచ్చే విదేశీయులు ఎవరైనా నేర చరిత్ర కలిగి ఉంటే.. విమానాశ్రయం నుంచే నేరుగా డిపోర్ట్ అయ్యే ప్రమాదం ఉందని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రుణాల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**టీ మీడియా, జూన్ 24ఖమ్మం:**బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి మరింత పాటుపడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో బ్యాంకుల 2025-26 ఆర్థిక సంవత్సర పని తీరును సమీక్షించి, 2026-27 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాల రుణాల విభాగంలో నిర్దేశించుకున్న రూ.11,635.78 కోట్ల లక్ష్యానికి గాను, రూ.12,551.44 కోట్లు అందించి, 107.87 శాతం నమోదు చేసినందుకు జిల్లా బ్యాంకింగ్ రంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రుణాలు పంపిణీలో జిల్లా బ్యాంకులు ముందంజలో ఉన్నాయని, వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.8378.18 కోట్ల లక్ష్యానికి గాను రూ.9841.64 కోట్లు రుణాల రూపంలో అందించి, 117.47 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగంలో పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.4,487.89 కోట్లు కాగా, రూ.4,008.20 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ టర్మ్ లోన్ల పంపిణీలో 134.82 శాతం ప్రగతి నమోదైందన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.2,968 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,293 కోట్ల రుణాలు పంపిణీ చేసి 77.25 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు. విద్యా రుణాల విషయంలో రూ.96.98 కోట్ల లక్ష్యానికి కేవలం రూ.28 కోట్లు మాత్రమే పంపిణీ కావడం గమనార్హమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా రుణాలపై విస్తృత అవగాహన కల్పించి, రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు విద్యా రుణాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ రుణాల పంపిణీలో 238 శాతం లక్ష్య సాధన నమోదైందని, జిల్లాలో ప్రస్తుతం 232 బ్యాంకు శాఖలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు.జిల్లాలో స్వయం ఉపాధి ప్రోత్సాహంలో భాగంగా ముద్ర పథకం క్రింద రూ.536 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (క్రింద రూ.13.17 కోట్ల వ్యయంతో 271 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 2,981 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం (పీఎంఎఫ్‌ఎంఈ) క్రింద 65 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. (ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్ సాయి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్, ఎస్సీ అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం ఎల్డిఎం రవి ప్రసాద్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యంగా

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్?లు పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ బాధ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ విషయంలో కొందరు నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జిల్లాల వారీగా నిర్వహించిన అవగాహన సదస్సులకు చెందిన పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని, ఎవరెవరు నిర్లక్ష్యం చేస్తున్నారో పేర్లతో సహా వెల్లడించగలనని, కానీ ఆ పరిస్థితులు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

# క్వింటా మొక్కజొన్నకు రూ.2310 ధర

### -ఎనుమాముల మార్కెట్ చరిత్రలో తొలిసారి

**టిమీడియా, జూన్24, వరంగల్:** ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ చరిత్రలో తొలిసారిగా మొక్కజొన్నకు రికార్డు ధర నమోదైంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో మొక్కజొన్నకు రికార్డు ధర లభించడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులు పోటీపడి మరీ క్వింటా మొక్కజొన్నకు రూ.2310 చొప్పున ధర చెల్లించి కొనుగోలు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 కు ఇది అత్యంత దగ్గరగా ఉండటం విశేషం. పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన రైతు మామిండ్ల దేవేందర్ ఈ ధరను దక్కించుకున్నారు. తన రెండెకరాల సాగులో పండిన 72 క్వింటాళ్ల పంటను విక్రయించి ఆయన భారీ లాభాలను పొందారు. సరైన యాజమాన్య పద్ధతులు, నాణ్యమైన దిగుబడితో పాటు ఓపెన్ మార్కెట్లో పెరిగిన డిమాండ్ ఈ రికార్డు ధరకు కారణమయ్యాయి. ఈ సంఘటనతో ఇతర రైతులలో కూడా మంచి ధర లభిస్తుందనే ఆశలు చిగురిస్తున్నాయి.

**రైతుకు కలిసివచ్చిన అదృష్టం**

ప్రభుత్వ మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో పంట సేకరణ ప్రక్రియలో జాప్యం జరగడంతో రైతు దేవేందర్ కొంత కాలం పంటను ఇంట్లోనే నిల్వ ఉంచారు. సాంకేతిక కారణాల వల్ల ప్రభుత్వం కొనుగోలు చేయడంలో ఆలస్యం చేయడం ఆయనకు ఇబ్బందిగా అనిపించినా, చివరికి అది లాభదాయకంగా మారింది. మార్కెట్ ధరలను నిశితంగా గమనించిన రైతు, డిమాండ్ పెరిగే వరకు వేచి చూశారు. ఓపెన్ మార్కెట్లో వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధరకు కేవలం 90 రూపాయల తేడాతోనే పంటను సేకరించడం రైతుకు ఎంతో ఊరటనిచ్చింది. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడంతో రైతు దేవేందర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉంచడం వల్ల నష్టపోతామని భావించిన రైతుకు, వ్యాపారుల పోటీతో ఊహించని ఆదాయం లభించింది. ఇది మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**మార్కెట్ రికార్డులకు కారణమైన నాణ్యమైన దిగుబడి**

ఎనుమాముల మార్కెట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రైవేటు వ్యాపారులు ఈ స్థాయిలో ధర చెల్లించారు. సీజన్ ప్రారంభంలో సాధారణంగా ధరలు తక్కువగా ఉంటాయి కానీ, నాణ్యమైన దిగుబడి మరియు ప్రస్తుత మార్కెట్ అవసరాలు ఈ రికార్డును సాధ్యం చేశాయి. రైతు దేవేందర్ కేవలం రూ.50 వేల పెట్టుబడితో రెండెకరాల్లో అధిక దిగుబడిని సాధించి ఆదర్శంగా నిలిచారు. ఎకరాకు ఆశించిన దానికంటే ఎక్కువ పంట రావడంతో పాటు, మార్కెట్లో గరిష్ట ధర లభించడం ఆయన ఆర్థిక స్థితిని మెరుగుపరిచింది. రాబోయే రోజుల్లో మిగిలిన రైతులకు కూడా ఇటువంటి ధరలు లభించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రికార్డు ధర స్థానిక రైతన్నల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.